సంక్షేమ పాలన జగన్‌కే సాధ్యం


తిరుమలాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎలీజా


గంగవరంలో నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

- లింగపాలెంలో కొత్త పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎలీజా
- కొయ్యలగూడెం మండలం గంగవరంలో పింఛన్ల పంపిణీ చేసిన నాయకులు

లింగపాలెం : అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పాలన సాగించడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. లింగపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు వైఎస్ జగన్‌మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక పింఛన్ మొత్తాన్ని విడతల వారీగా పెంచుతున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వం మాదిరిగా కాకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నేరుగా ఇంటి ముంగిటకే వచ్చి చేరుతుండడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. లింగపాలెం మండలంలో కొత్త పింఛన్లు 299 మందికి మంజూరయ్యాయని, వారికి రూ2,750చొప్పున పంపిణీచేసినట్లు చెప్పారు.

పచ్చమీడియా ప్రచారం నమ్మవద్దు

పింఛన్లు తొలగిస్తున్నారంటూ పచ్చమీడియా, టీడీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని ఎమ్మెల్యే ఎలీజా ప్రజలను కోరారు. అర్హులైన ఏ ఒక్కరికి పింఛన్ ఆగదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే తట్టుకోలేని టీడీపీ నేతలు బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. చంద్రబాబునాయుడు ఎన్నికలు వస్తున్నాయని పదవీకాంక్షతో ప్రచారాలకు వెళ్లటం ప్రారంభించి ఇప్పటికే 11 మందిని బలిగొన్నారని, దీంతో ప్రజలందరు ఇదేమి ఖర్మరా బాబు అంటున్నారని ఎలీజా మండిపడ్డారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు మట్టా సురేష్, కర్లపూడి జాన్సి, ఎంపీడీఓ ఎస్.ఆశీర్వాదం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత మునునూరి వెంకటేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ కొఠారి మోహనరావు, సొసైటీల చైర్‌పర్సన్లు ఉప్పలపాటి వరప్రసాద్, ఎం.లోక్‌నాథ్‌రెడ్డి, సర్పంచ్‌లు తగరం హేమలత, టి శాంతరావు, సీహెచ్ రవిబాబు, ఇనుగంటి రాజేష్, కె.రమేష్, పి.ప్రసాద్, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నేతలు రావి కొండయ్య, మందడపు నరిసింహారావు, బి ప్రభాకరరెడ్డి, మేకల రాజు, బేతిన మధు, నూతలపాటి శ్రీను, ఎం.సుమన్ పాల్గొన్నారు.

గంగవరంలో పింఛన్ల పంపిణీ

కొయ్యలగూడెం : రాజవరం గ్రామపంచాయతీ పరిధిలోని గంగవరంలో గురువారం నూతన పింఛన్లను పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కంచర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ యేలేటి చినతుక్కయ్య లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. సచివాలయం ఒకటిలో 29, సచివాలయం రెండులో 11 మొత్తం 40 మంది నూతన లబ్ధిదారులకు రూ.2750 చొప్పున పింఛన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మద్దిపట్ల సోమేశ్వరరావు, యాలుగుబంటి తాతారావు, ఎంపీటీసీ కొండేపాటి చింతయ్య, బాల యేసు, ప్రభాకర్ రావు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో పేదలకు సంక్షేమం

జంగారెడ్డిగూడెం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల్లాంటి పథకాలు అమలు చేయడం ద్వారా పేదలకు సంక్షేమ లబ్ధి చేకూరి సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం తిరుమలాపురంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఎలీజా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రహదారి, డ్రెయినేజీ సదుపాయం కావాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, డ్రెయినేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ఎలీజా తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం అమలు చేయని పథకాలను ప్రస్తుత ప్రభుత్వంలో అమలు జరుగుతున్నాయన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో పథకాలు పొందాలంటే జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే పథకాలు మంజూరు చేసేవారన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన అందిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, సర్పంచ్ కనుపర్తి శ్రీనివాస్, ఎంపీటీసీ వేముల రత్నకుమారి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, సొసైటీ చైర్మన్ రాజులపాటి అన్నవరం, కోఆప్షన్ సభ్యులు లాల్ అహ్మద్, వైఎస్సార్‌సీపీ నాయకులు కనుపర్తి వేణుమాధవ్, వేముల చంటి, కనుపర్తి ధనకుమార్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

చింతలపూడి : చింతలపూడి మండలం, యర్రగుంటపల్లి గ్రామానికి చెందిన వివాహిత పైడిమత్స ఈశ్వరీ దుర్గ అదృశ్యమైనట్లు ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంట్లో భర్త , అత్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండటంతో మనస్తాపం చెంది దుర్గ ఇంట్లో నుంచి వెళ్లిపోయినట్లు ఎస్సై హరికృష్ణ గురువారం తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ఇఫ్టూ క్యాలెండర్ ఆవిష్కరణ


ఇఫ్టూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం : స్థానిక మార్కెట్ యార్డులో ఇఫ్టూ రాష్ట్ర కమిటీ ముద్రించిన క్యాలెండర్‌ను ఇఫ్టూ డివిజన్ నాయకులు ముప్పిడి అబ్బులు గురువారం ఆవిష్కరించారు. పీడీఎస్‌యు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్.రామ్మోహన్ మాట్లాడుతూ క్యాలెండర్‌లో దేశంలో జరిగే పండుగలతో పాటు దేశ స్వాతంత్రం కోసం, కార్మిక వర్గాల కోసం పోరాటాలు చేసి అమరులైన వారి వర్ధంతులను తెలియజేశారన్నారు. ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ, నాయకులు తమ్మా సామలింగ మల్లికార్జునరావు, పోడిదోలు దుర్గారావు, గంపల వెంకటేష్, ముప్పిడి రాంబాబు, ముప్పిడి గంగారాం, మర్రి చెన్నారావు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక


షేక్ తడాహికో


టి.రామకృష్ణ

జంగారెడ్డిగూడెం : ఉపాధ్యాయుల పోరాటాలకు చిరునామాగా యూటీఎఫ్ నిలుస్తుందని యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్యాంబాబు అన్నారు. యూటీఎఫ్ మండల శాఖ ఎన్నికలు బుధవారం రాత్రి ఆ సంఘ డివిజన్ భవనంలో నిర్వహించారు. తొలుత సావిత్రి బాయి పూలే, యూటీఎఫ్ వ్యవస్థాపకుడు పోలిశెట్టి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్నిక ప్రక్రియ నిర్వహించి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవఅధ్యక్షుడిగా ఎస్. యేసు రత్నం, అధ్యక్షుడిగా షేక్ తడాహికో, ప్రధాన కార్యదర్శిగా టి.రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా ఎం.మురళీ మోహన్, కోశాధికారిగా ఎస్‌కేఎస్‌ఎం షరీఫ్‌లను ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్యాంబాబు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. జిల్లా కార్యదర్శి అల్లాడి రాజు, జిల్లా ఆడిట్ మెంబర్ ఎంఏ నబీ పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి


ఆర్డీవో ఝాన్సీరాణికి వినతిపత్రం అందజేస్తున్న నిర్వాసితులు, ప్రజాసంఘాల నాయకులు

జంగారెడ్డిగూడెం : పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద నిర్వాసితులతో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సంఘం, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.రవి, జిల్లా అధ్యక్షుడు ఎం.జీవరత్నం మాట్లాడుతూ చాలా నిర్వాసిత గ్రామాల్లో భూమికి భూమి ఇవ్వలేదని ఇచ్చినచోట్ల వివాదాల భూములే ఎక్కువగా కేటాయించారన్నారు. వరదల సమయంలో ఇల్లు కూలిపోయిన వాళ్లకి పరిహారం కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితుల సమస్యలపై స్పందించాలని కోరుతూ ఆర్డీవో ఝాన్సీరాణికి వినతిపత్రం అందజేశారు.

వృద్ధులకు రగ్గుల పంపిణీ


వృద్ధులకు రగ్గులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం : స్థానిక లివింగ్ శాక్రిఫైజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయం వద్ద గురువారం 100 మంది వృద్ధులకు, వికలాంగులకు ఉన్ని రగ్గులు పంపిణీ చేశారు. సంస్థ డైరెక్టర్ ఎం.దేవసహాయం, ట్రెజరర్ ఎం.ప్రేమకుమారి మాట్లాడుతూ 5వేల రగ్గుల పంపిణీ లక్ష్యం కాగా ఇప్పటివరకు ఏలూరు జిల్లాలోని పలు గ్రామాలతో పాటు, పోలవరం నియోజకవర్గంలో 1,300 రగ్గులు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ గంజిమాల రామారావు, సర్పంచ్ ముప్పిడి విజయ్‌కుమారి, వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్, మండల కో–ఆప్షన్ సభ్యులు షేక్ బాజీ, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగిరపర్చండి


అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు

చింతలపూడి : మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీపీ డా బి.రాంబాబు నాయక్, జెడ్పీటీసీ ఎం.నీరజా సుధాకర్ గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా మండలంలో పక్కా గృహాల నిర్మాణం, రహదారుల నిర్మాణాలపై అధికారులతో చర్చించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

మెరుగైన విద్యను అందించడానికి కృషి చేయాలి

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంపీపీ డా రాంబాబు నాయక్ అన్నారు. లింగగూడెం ఎంపీపీ పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యా అభివృద్ధికి కోట్లు ఖర్చుపెడుతోందని, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని కోరారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి


పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి ఇబ్రహీం షరీఫ్

చింతలపూడి : పెండింగ్ కేసులను పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక్కటే చక్కటి పరిష్కార మార్గమని జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ షేక్ ఇబ్రహీం షరీఫ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కోర్టు ఆవరణలో సర్కిల్ పరిధిలోని పోలీస్ అధికారులతో జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్ష జరిపారు. ఫిబ్రవరి 11న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్ ఉన్న కేసులను ఎక్కువ శాతం పరిష్కరించడానికి పోలీస్, ఎక్సైజ్ అధికారులు సహకరించాలని కోరారు. కేసులను రాజీ చేసుకునే విధంగా కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రీలోక్ అదాలత్‌లో సిట్టింగ్స్ ఏర్పాటు చేసి రాజీ పడదగ్గ క్రిమినల్, కుటుంబ తగాదా, బ్యాంక్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, సివిల్ కేసులను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో సీఐ ఎంవీఎస్ మల్లేశ్వరరావు, ఎక్సైజ్ సీఐ సాయి స్వరూప్, జీలుగుమిల్లి సీఐ బి వెంకటేశ్వరరావు, నాలుగుమండలాల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి


జి.కొత్తపల్లిలో జీడిమామిడి తోటను పరిశీలిస్తున్న హెచ్ఓ దేవదానం

ద్వారకాతిరుమల : జీడిమామిడి తోటల పునరుద్ధరణ, పూత, పిందె దశలో రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని మండల ఉద్యాన శాఖాధికారి ఎ.దేవదానం రైతులకు సూచించారు. జి.కొత్తపల్లి గ్రామంలో జీడిమామిడి తోటలను గురువారం ఆయన పరిశీలించారు. సాగులో ఎరువులు, నీటి యాజమాన్య పద్ధతులను తప్పక పాటించాలన్నారు. బోరాన్ లోపం ఉన్న తోటల్లో పూత బాగా వచ్చినా ఫలదీకరణ సరిగ్గా జరగకపోవడం వల్ల పిందెకట్టు సరిగ్గా ఉండదన్నారు. బోరాన్ లోపాన్ని సవరించి, పూమొగ్గలు బయటకు రాక ముందు బోరాక్స్ పౌడర్ 2 గ్రాములను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయడం వల్ల పిందెకట్టు పెరుగుతుందన్నారు. అనంతరం పామాయిల్, తీగజాతి పందిర్లు, అంటు జీడిమొక్కలు, కొబ్బరి, బొప్పాయి, టీసీ బనాన వంటి ఉద్యాన పంటలకు ప్రభుత్వం అందించే రాయితీలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో రైతులు దాసరి ఏసురత్నం, గొల్లపల్లి వీర్రాజు, జె.లక్ష్మణరావు, గొల్లపల్లి మణయ్య తదితరులున్నారు.

దాతల సహకారం


స్వచ్ఛంద ట్రాఫిక్ పోలీసు విధులు నిర్వర్తిస్తున్న నాగేశ్వరరావుకు సైకిల్, నగదు అందజేస్తున్న సీఐ

చింతలపూడి: చింతలపూడి పట్టణంలో స్వచ్ఛందంగా ట్రాఫిక్ పోలీసు విధులు నిర్వహిస్తున్న రావి నాగేశ్వరరావుకు దాతల సహకారంతో కొత్త సైకిల్‌తో పాటు రూ.11,200 నగదును గురువారం సీఐ ఎంవీఎస్ మల్లేశ్వరరావు అందచేశారు. నాగేశ్వరావు ఊట సముద్రం నుంచి ప్రతి రోజూ సైకిల్‌పై చింతలపూడి వచ్చి బోసుబొమ్మ సెంటర్‌లో ట్రాఫిక్ నియంత్రణ చేస్తుంటాడు. పేదరికంతో ఇబ్బందులు పడుతున్న అతని సేవలను స్థానిక విలేకరులు ఫేస్ బుక్ ద్వార ప్రచారం చేయడంతో దాతలు స్పందించి సహాయం అందించారు. కార్యక్రమంలో ఎస్సై హరికృష్ణ, సయ్యద్ ఖలీల్, భాస్కర్, మానేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

భూముల వివరాలు సేకరణ


రైతుల నుంచి వివరాలను సేకరిస్తున్న వీఆర్‌ఓలు

బుట్టాయగూడెం : చింతలపూడి ఎత్తిపోతల పథకం కాల్వ పనులకు సంబంధించి భూముల వివరాలను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు రైతుల నుంచి గురువారం సేకరించారు. గతంలో చింతలపూడి ఎత్తిపోతల పథకంలో కాల్వ తవ్వకాలకు సేకరించి ఆ భూముల్లో పనులు నిర్వహించారు. అయితే ప్రభుత్వం కాల్వ వెడల్పు పెంచడంతో వాటికి సంబంధించిన భూముల వివరాలను సేకరించారు. దీనికి సంబంధించి సుమారు 244 మంది రైతులు తమ వివరాలను అందజేసినట్లు తహసీల్దార్ ఎస్.శారా శాంతి తెలిపారు.

తాగునీటి సరఫరా ప్రారంభం


మోటార్‌ను ఆన్‌చేస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి

పోలవరం రూరల్ : పోలవరం మండలం కొత్త పట్టిసీమ గ్రామ ప్రజలకు గోదావరి నీటిని తాగునీరుగా సరఫరా చేయడం ప్రారంభించారు. ఇటీవల కొత్తపట్టిసీమ సర్పంచ్ మైగాపుల విజయదుర్గ, ఎంపీటీసీలు వలవల వరలక్ష్మి తాగునీటి సమస్యను ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. దీంతో మండల పరిషత్ నుంచి రూ. 5 లక్షలు మంజూరు చేశారు. గోదావరి నది ఒడ్డు నుంచి మోటార్‌ద్వారా తోడి పంపింగ్ చేసేలా ఏర్పాట్లు చేశారు. పంచాయతీ పైప్‌లైన్ ద్వారా ప్రజలకు నీటిని అందించే కార్యక్రమాన్ని ఎంపీపీ వెంకటరెడ్డి ప్రారంభించారు. ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసబాబు, మైగాపుల దుర్గాప్రసాద్, వలవల బాలాజీ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలరాజు పరామర్శ

బుట్టాయగూడెం : ఇటీవల అనారోగ్యం బారినపడి చికిత్సపొంది కోలుకున్న దొరమామిడి సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకులు పోలిన సుబ్రహ్మణ్యంను గురువారం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దొరమామిడిలో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని, రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు. అదేవిధంగా కామయ్యకుంటకు చెందిన పార్టీ సీనియర్ నాయకులు కుంజా భద్రంను ఎమ్మెల్యే బాలరాజు పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, గగ్గులోతు మోహన్‌రావు, కారం రమణ, కొవ్వాసి నారాయణ, కుంజా ప్రసాద్, చింతలపూడి వెంకట నారాయణ, సోయం వెంకట రామయ్య, విజయ్ పాల్గొన్నారు.

18 లీటర్ల సారా స్వాధీనం.. ముగ్గురి అరెస్టు

చింతలపూడి: చింతలపూడి ఎస్‌ఈబీ స్టేషన్ పరిధిలోని దాడులు నిర్వహించి 18 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఈబీ ఇన్‌స్పెక్టర్ సాయిస్వరూప్ గురువారం చెప్పారు. చింతలపూడి మండలం రాఘవాపురంలో ఇంజుముడి రాంబాబును అరెస్టు చేసి, అతని నుంచి 10 లీటర్ల సారా, లింగపాలెం గ్రామంలో బొర్రా సర్వేశ్వరరావును అరెస్టు చేసి అతని నుంచి 5 లీటర్లు, కామవరపుకోటలో కరిపోతు రమ్యకుమారి నుంచి 5 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే పాత కేసుల్లో నేరస్తులు అయిన రేచర్ల గ్రామానికి చెందిన గుగ్గులోతు బాసి, ప్రగడవరం గ్రామానికి చెందిన ఎమ్మెలియాలు బైండోవర్ నిబంధనలు అతిక్రమించడంతో తహసీల్దార్ కోర్టులో హాజరుపరచగా, తహసీల్దార్ ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున జరిమానా విధించినట్లు చెప్పారు. ఈ దాడుల్లో ఏలూరు డీటీఎఫ్ సిబ్బంది, చింతలపూడి ఎస్ఈబీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

చింతలపూడి : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో యర్రంపల్లి గ్రామంలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సకాలంలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ప్రతి ఒక్క రూ రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని సూచించారు. గ్రామంలో 31 మంది రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రసూల్, టెక్నీషియన్లు జీఎస్‌వీ ప్రసాద్, సీహెచ్ లక్ష్మణ్, వై ముక్కమ్మ, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోతలు

జంగారెడ్డిగూడెం : మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏపీఈపీడీసీఎల్ ఈఈ కేఎం అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీ దర్భగూడెం ఫీడర్‌లో ట్రీ కటింగ్, మరమ్మతులు నిర్వహిస్తున్నామని, దీంతో తాడువాయి, చల్లవారిగూడెం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు.

చింతలపూడి : ట్రీకటింగ్, ఇంటర్మీడియేట్ పోల్ ఎరక్షన్, మరమ్మతు పనుల నేపథ్యంలో శుక్రవారం చింతలపూడి 33 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని నాడిరెడ్డి గూడెం ఫీడర్, ఇండస్ట్రియల్ ఫీడరు, 33 కేవీ లింగపాలెం ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఈఈ కేఎం అంబేద్కర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9నుంచి మధ్యాహ్నం 3గంటలవరకు విద్యుత్ ఉండదన్నారు.

ద్వారకాతిరుమల: 33 కేవీ ఫీడర్ పరిధిలోని ద్వారకాతిరుమల, వెంకటకృష్ణాపురం, గుండుగొలనుకుంట, దొరసానిపాడు గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ నరసింహ స్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు


రెడ్డిగణపవరంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న డీఎస్పీ లతాకుమారి


జంగారెడ్డిగూడెంలో సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో ఝాన్సీరాణి


చింతలపూడిలో మాట్లాడుతున్న సీఐ మల్లేశ్వరరావు

జంగారెడ్డిగూడెం : సంక్రాంతిని ఆహ్లాదకరమైన వాతావరణంలో కుటుంబ సభ్యులతో నిర్వహించుకోవాలని జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎం.ఝాన్సీరాణి, డీఎస్పీ కేవీ సత్యనారాయణ అన్నారు. జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ పరిధిలోని పోలీసు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు మేరకు కోడిపందాలు, జూదక్రీడలపై కఠిన ఆంక్షలు అమలవుతున్నాయన్నారు. కావున అధికారులు ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించి సంక్రాంతి నేపథ్యంలో కోడిపందాలు, గుండాట, పేకాట వంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కోడిపందాలు, జూదక్రీడలు నిర్వాహకులు, పాల్గొనే వారు అందరూ శిక్షార్హులే అని పేర్కొన్నారు. క్రికెట్, వాలీబాల్ తదితర క్రీడా టోర్నమెంట్‌లు, ముగ్గుల పోటీలు, ఇతర సాంప్రదాయ క్రీడలు నిర్వహించడం వల్ల , యువత ఆయా క్రీడలు చూసేందుకు మొగ్గుచూపుతారన్నారు. కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలోని తహసిల్దార్‌లు, ఎంపీడీవోలు, సీఐలు, ఎస్సైలు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డిగణపవరంలో..

బుట్టాయగూడెం : పోలవరం సబ్ డివిజన్ పరిధిలోని మండలాల్లో కోడి పందేలు, గుండాట, జూదం, అక్రమ మద్యం రవాణా వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలవరం డీఎస్పీ కె.లతాకుమారి హెచ్చరించారు. గురువారం రెడ్డిగణపవరంలో గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వై. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ రాహూల్‌దేవ్‌శర్మ ఇచ్చిన ఆదేశాల మేరకు అసాంఘిక కార్యక్రమాలపై గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. ప్రతి రోజూ మండల స్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తారని చెప్పారు. ఇప్పటికే కోడిపందేల నిర్వహణకు సంబంధించిన నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా యువత సంక్రాంతి పండుగ మూడు రోజులు సంస్కృతి, సాంప్రదాయాలతో కూడిన పోటీలను నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఎం. జయబాబు, కార్యదర్శి కిరణ్, మహిళా పోలీసులు లలిత, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. జీలుగుమిల్లి రామాలయం వద్ద కోడి పందేల నిర్వహణపై, పోలీసులు తీసుకునే కఠిన చర్యలపై సీఐ బి.వెంకటేశ్వరరావు ప్రజలకు అవగాహన కల్పించారు.

చింతలపూడిలో..

చింతలపూడి: మండలంలో కోడి పందేలు, పేకాట, గుండాట వంటివి జరగకుండా రెవెన్యూ, పోలీస్, పంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ కృష్ణజ్యోతి ఆదేశించారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో పోలీసు, రెవెన్యూ, పంచాయతీ , మహిళా పోలీసులతో నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడారు. హైకోర్టు ఆదేశాలను ప్రతీ ఒక్కరూ పాటించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా పందేల బరులు కనిపిస్తే తక్షణం సమాచారం అందించి వాటిని తొలగించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓలదేనన్నారు. కోడిపందేలకు తోటలను లీజుకు ఇచ్చే యజమానులపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. సీఐ ఎంవీఎస్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు కోడిపందేల నిరోధానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మద్యం, సారా విక్రయాలపై నిఘా ఉంచినట్లు తెలిపారు. ఎస్సై సీహెచ్ హరికృష్ణ పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో..

కొయ్యలగూడెం: కోడిపందేలు, జూద క్రీడలపై కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నామని, వీటిని నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలవరం డీఎస్పీ కె.లతాకుమారి హెచ్చరించారు. గురువారం కొయ్యలగూడెంలో ఎస్సై జీజే విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. యువత జూదక్రీడల బారిన పడకుండా ముగ్గుల పోటీలు నిర్వహించాలన్నారు.ఆటో యూనియన్ సంఘాలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు ర్యాలీలో పాల్గొన్నారు.